క్లుప్తంగా

ఘనంగా రామలింగేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవం



రామలింగేశ్వరస్వామికి పూజలు చేస్తున్న సర్పంచ్ అప్పాజి, భక్తులు

కె.కోటపాడు : ఆనందపురంలో గల శ్రీరామ లింగేశ్వరస్వామి, రమా సత్యనారాయణ స్వామి ఆలయ 32వ వార్షికోత్సవాన్ని శుక్ర వారం ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పూజా కార్యక్రమాలు జరిపారు. ఆలయ అర్చకులు రమా సత్యనారాయణ స్వామి వారి కల్యాణం చేశారు. రామలింగేశ్వ రునికి గ్రామ సర్పంచ్ వంటాకు అప్పాజి, మాజీ సర్పంచ్ గురు బంగారునాయుడు, వర్తక సంఘం అధ్యక్షుడు చిట్టిబాబు పూజలు చేశారు. గ్రామ సర్పంచ్ జిల్లాస్థాయి గుర్రం పరుగు పందాలు నిర్వహించి విజేతలకు నగదు పురస్కారాలు అందించారు.

స్పర్శ లేని మచ్చల పట్ల అప్రమత్తం



లెప్రసీపై అవగాహన కల్పిస్తున్న పీహెచ్‌సీ వైద్యాధికారి పూజ్య మేఘన

దేవరాపల్లి: స్పర్శ లేని మచ్చల పట్ల అప్రమ త్తంగా ఉండాలని దేవరాపల్లి పీహెచ్‌సీ వైద్యా ధికారి ఈ. పూజ్యమేఘన తెలిపారు. చింతల పూడి పంచాయితీ పరిధిలోని చింతలపూడి, కొత్తూరు, సమ్మెద, బల్లిపురం గ్రామాల్లో ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమాన్ని శుక్రవారం ఆమె నిర్వహించారు. ఈ సందర్భంగా మాతా, శిశు మరణాలు, రక్తహీనత, స్పర్శ లేని మచ్చ లపై సమగ్రంగా అవగాహన కల్పించారు. దీర్ఘ కాలిక వ్యాధిగ్రస్తుల ఇళ్లకెళ్లి వైద్య సేవలందిం చారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో మురళీకృ ష్ణ, హెల్త్ అసిస్టెంట్ సీహెచ్ కృష్ణ, ఏఎన్‌ఎం లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి మహిళా కబడ్డీ పోటీలు నేడు

దేవరాపల్లి: దేవరాపల్లిలో ఉమామహేశ్వరిదేవి కల్యాణ (తీర్థ) మహోత్సవాన్ని పురస్కరిం చుకుని శనివారం జిల్లా స్థాయి మహిళా కబడ్డీ పోటీలు నిర్వహించేందుకు టీటీడీ కల్యాణ మం డపం ఆవరణలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు దాతలు సమకూర్చిన రూ. 10 వేలు, రూ. 8 వేలు, రూ. 6 వేలు, రూ. 4 వేలు చొప్పున నగదు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు.

ఎన్టీఆర్ వైద్యాలయంలో ఆరోగ్యశ్రీ కౌంటర్



సేవలకు సిద్ధంగా ఉన్న ఆరోగ్యశ్రీ కౌంటర్

అనకాపల్లిటౌన్: స్థానిక ఎన్టీఆర్ వైద్యాలయంలో ఆరోగ్యశ్రీ కౌంటర్ అందుబాటులోకి వచ్చింది. శస్త్రచికిత్సలు అవసరమైన రోగులు కౌంటర్‌లో సంప్రదిస్తే ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్యానికి సలహాలతో కూడిన వైద్యానికి ప్రక్రియ పూర్తి చేస్తామని వైద్యాలయ సూపరిం టెండెంట్ శ్రావణ్‌కుమార్ తెలిపారు. ప్రైవేట్ ఆస్పత్రిలో ఆరోగ్యశ్రీ వర్తించినట్లయితే రోగి వివరాలు కౌంటర్‌లో నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు. చికిత్స అనంతరం జీవన భృతి, రోగుల సౌకర్యార్థం 104, 108 సేవలు ఏర్పాటు చేశామన్నారు.

వలంటీర్ అంకితభావం



పెందుర్తిలో రమణమ్మకు పింఛన్ అందజేస్తున్న వలంటీర్ దేవి

రోలుగుంట: వడ్డిప గ్రామానికి చెందిన శివకోటి రమణమ్మ ఇటీవల విశాఖలో రొమ్ము క్యాన్సర్‌కు చికిత్స చేయించుకుని పెందుర్తి మండలం దగ్గువానిపాలెం గ్రామంలో కుమార్తె ఇంట్లో ఉంటోంది. ఆమె వివరాలు తెలుసుకున్న వలంటీర్ పెదిరెడ్ల దేవి అక్కడికి వెళ్లి శుక్రవారం వితంతు పింఛన్ అం దజేసింది. తన గురించి తెలుసుకుని వచ్చి పిం ఛన్ ఇచ్చిన వలంటీర్‌కు రమణమ్మ కృతజ్ఞతలు చెప్పుకుంది.

సంక్షేమ పాలనలో ఏపీ టాప్

- 'గడప గడపకు'లో డిప్యూటీ సీఎం బూడి
- థింసా నృత్యాలతో స్వాగతం పలికిన గ్రామస్తులు



సత్యవరంలో ప్రజలతో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు

మాడుగుల: ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ప్రభుత్వం తమదని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. మండలంలోని సత్యవరం గ్రామంలో శుక్ర వారం గడపగడపకు మన ప్రభుత్వంలో ఆయన సంక్షేమ పథకాలు అందుతున్న తీరు ప్రజలకు వివ రించారు. అడుగడుగున మహిళలు ఆయనకు హార తులు పట్టి స్వాగతించారు. ఈ సందర్భంగా గ్రామం లో ప్రధాన సమస్యగా ఉన్న డ్రైనేజీలు ఏర్పాటు చేయడానికి ఎంత ఖర్చు అయినా వెనుకాడేది లేద ని.. ఇందుకు సంబంధించి ప్రతిపాదనలు తయారు చేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నరసింగరావుకు ఆదేశాలు జారీ చేశారు. విద్యుత్ సమస్యలు తక్షణం పరిష్కరించాలని ట్రాన్స్‌కో ఏఈ ఎం. రాంబాబును ఆదేశించారు. వైఎస్సార్ ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుండి నేటి వరకు సత్యవరం సచివాలయం పరిధిలో 3,900 మంది లబ్ధిదారులకు రూ. 10 కోట్ల 70 లక్షల 50 వేల విలువైన సంక్షేమ పథకాలు అం దించామన్నారు. మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో 17.34 లక్షలతో నిర్మాణమైన నాడు నేడు పనులను ప్రారంభించారు. డ్వాక్రా సంఘాల మహిళలకు సాంకేతిక కారణాల వలన ఆగిన నగదు సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలన్నారు. ప్రమాదానికి గురైన సచివాలయ లైన్‌మేన్ రమేష్ కుటుంబానికి తనవంతు సాయం అందిస్తానని హామీ ఇచ్చారు. కుమ్మరి వీధిలో మొల్లమాంబ కమ్యూనిటీ భవనం మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అంతక ముందు సచివాలయం వద్ద నూత నంగా నిర్మించిన వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని ప్రారంభించారు. తల్లిదండ్రీ మృతి చెందడంతో మధ్యలో చదువు నిలిపేసిన టోకూరు లక్ష్మి చదువు కొనసాగించడానికి సమీపంలో ఉన్న కస్తూరిబా గాంధీ పాఠశాలలో చేర్పించాలని, ఎంఈవో దేముడమ్మకు ఆదేశాలు జారీ చేశారు. ఎంపీపీ వేమవరపు రామధర్మజ, వైస్ ఎంపీపీలు తాళ్లపురెడ్డి వెంకట రాజారామ్, కొత్తపల్లి శ్రీనివాస్, వైఎస్సార్ సీపీ మాడుగుల పట్టణ అధ్యక్షుడు బొమ్మిశెట్టి శ్రీనివాస రావు, వైఎస్సార్ సీపీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఇం దుకూరి నాగరాజు, ఎంపీటీసీ తలారి అప్పారావు, శనివాడ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

మెగా లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి



మాట్లాడుతున్న 9వ అదనపు జిల్లా జడ్జి ఫణికుమార్

చోడవరం రూరల్: సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా ఈ నెల 11న నిర్వహించనున్న మెగా లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని 9వ అద నపు జిల్లా కోర్టు న్యాయమూర్తి ఎస్‌ఎం ఫణికుమార్ కోరారు. శుక్రవారం స్థానిక 9వ అదనపు జిల్లా కోర్టు ప్రాంగణంలో బార్ అసోసియేషన్ సభ్యులు, పోలీసు సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. రాజీ పడదగ్గ కేసుల్లో ఉభయ పక్షాల కక్షిదారులను ఒప్పించడానికి ప్రయత్నించాల్సిందిగా పోలీసు సిబ్బందికి, న్యాయ వాదులకు సూచించారు. సీనియర్ సివిల్ జడ్జి సత్తి అరుణశ్రీ మాట్లాడుతూ కక్షిదారులు లోక్ అదాల త్‌లో రాజీ పడడం ద్వారా కలిగే ప్రయోజనాలను వారికి అర్థం అయ్యే రీతిలో చెప్పాలని సూచించారు. సీనియర్ న్యాయవాది పోతల ప్రకాశరావు, చోడవరం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి.శ్రీనివాసరావు, పరిసర మండల పోలీసుస్టేషన్ల నుంచి పలువురు ఎస్ ఐలు సమావేశానికి హాజరయ్యారు.

అన్ని పార్టీల నాయకులు సహకరించాలి



ఆందోళన చేస్తున్న వారిని వారిస్తున్న డీఎస్పీ సునీల్

రావికమతం: సున్నితమైన అంశాల్లో అన్ని పార్టీల నేతలు సహకరించాలని అనకాపల్లి డీఎస్పీ సునీల్ కళ్యానపులోవలో ఆందోళన చేస్తున్న టీడీపీ, జనసేన నాయకులకు సూచించారు. కళ్యానపులోవలో ఆలయ అభివృద్ధి పనుల్లో భాగంగా తొలగించిన శివలింగాన్ని మరలా ఏర్పాటు చేయాలని, అశాస్త్రీయంగా తొలగిం చిన వారిపై చర్యలు చేపట్టాలంటూ మాజీ ఎమ్మెల్యే కేఎస్ఎన్ రాజు, జనసేన నాయకుడు పీవీఎస్ఎన్ రాజు ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. వారిని ఉద్దేశించి డీఎస్పీ సునీల్ మాట్లాడారు. ఆలయంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని.. మహాశివరాత్రి ఉత్సవా లకు ఆటంకం కలిగించకుండా అంతా సహకరించాని కోరారు. కొత్తకోట సీఐ సయ్యద్ ఇలియాస్ మహ మ్మద్, పలు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం కావాలి

కె.కోటపాడు : ఉగాది నాటికి అనకాపల్లి జిల్లాలో 13 వేల ఇళ్లల్లో గృహప్రవేశాలు జరిగేలా లక్ష్యం నిర్దే శించుకున్నట్లు అనకాపల్లి జిల్లా హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.కూర్మినాయుడు తెలిపారు. మండలంలో ఎ.కోడూరు, కె.కోటపాడు గ్రామాల్లో ఇళ్లను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణదారులతో ఆయన మాట్లాడారు. కె.కోట పాడు మండలంలో సొంత ఇంటి స్థలాలు ఉన్న 1420 మందికి ఇప్పటికే నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఒక్కో లబ్ధిదారుకు గృహ నిర్మాణశాఖ ద్వారా రూ.లక్షా 50 వేలతో పాటు ఉపాధి నిధులు రూ. 30 వేలు కలిపి రూ.లక్షా 80 వేల చొప్పున బిల్లులు అందించను న్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆయనతో పాటు మాడుగుల హౌసింగ్ డీఈ శామ్యూల్‌రాజ్, ఏఈ బి.రవిబాబు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు రామారావు, ప్రసాద్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు నవీన్, సత్యనారా యణ ఉన్నారు.

గొర్రెలు, మేకలకు వ్యాక్సినేషన్

కె.కోటపాడు : గొర్రెలు, మేకలు పారుడు వ్యాధి బారిన పడకుండా పీపీఆర్ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలని ఎ.కోడూరు ఆర్బీకే పశువైద్య సహా యకుడు ఆర్.సాయికుమార్ తెలిపారు. శుక్ర వారం ఎ.కోడూరులో 470 గొర్రెలు, మేకలకు పీపీఆర్ వ్యాక్సిన్ వేశారు. పశు సంవర్ధకశాఖ ద్వారా ఈ వ్యాక్సిన్‌ను ఉచితంగా వేస్తున్నట్లు తెలి పారు. ఈ నెల 28 వరకూ కార్యక్రమం జరు గుతుందన్నారు.

దేవరాపల్లిలో..

దేవరాపల్లి: నాలుగు నెలల వయసు దాటిన గొర్రెలు, మేకలకు పారుడు వ్యాధి నివారణ టీకాలు తప్పనిస రిగా వేయించాలని దేవరాపల్లి పశువైద్యాధికారి ఎస్. అలేఖ్య తెలిపారు. ఈ మేరకు దేవరాపల్లిలో టీకా శిబి రాన్ని శుక్రవారం ఆమె నిర్వహించి 80 గొర్రెలు, మేక లకు టీకాలు వేశారు. ప్రాణాంతక పారుడు వ్యాధి పట్ల నిర్లక్ష్యం వహించకుండా సకాలంలో టీకాలు వేయించాలని రైతులకు సూచించారు.

అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం తగదు



మాట్లాడుతున్న ఎంపీడీవో లోకుల యాదగిరీశ్వరరావు

నాతవరం: ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా సచివాలయాల ద్వారా సేవలందించాలని ఎంపీడీ వో లోకుల యాదగిరీశ్వరరావు అన్నారు. తన కార్యాలయంలో శుక్రవారం హౌసింగ్, పంచాయతీ కార్యదర్శులు, ఆర్‌డబ్ల్యూస్, వెలుగు, ఉపాధి హామీ పథకం అధికారులతో సమీక్షా నిర్వహిం చారు. ఉగాది నాటికి ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయా లన్నారు. ఇల్లు మంజూరైనా సకాలంలో ప్రారంభిం చని లబ్ధిదారుల ఇళ్లను కలెక్టర్ ఆదేశాల ప్రకారం రద్దు చేస్తామన్నారు. సచివాలయాల్లో ప్రజలకు అందించే సేవలు పారదర్శకంగా ఉండాలన్నారు. హౌసింగ్ పీఆర్ జేఈలు జోగారావు, శ్రీవెంకటేశ్వ రమ్మ, వెలుగు ఏపీఎం మర్రిలక్ష్మి, ఏపీవో చిన్నారావు, ఈవోపీఆర్‌డీ ప్రేమలీల, కార్యదర్శులు పాల్గొన్నారు,

చింతపాకలో ఉచిత కంటి వైద్య శిబిరం

బుచ్చెయ్యపేట : మండలంలోని చింతపాక గ్రామం లో శుక్రవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిం చారు. ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ ఆదేశాలతో సర్పంచ్ గొలజాన శ్రీను గ్రామ రామకోవెల వద్ద శిబిరం ఏర్పాటు చేయగా అనకాపల్లి ఏరియా ఆసు పత్రి వైద్య సిబ్బంది రోగులకు వైద్య సేవలు అందిం చారు. కంటి సమస్యలతో బాధపడుతున్న రోగులు ఉచితంగా వైద్య సేవలు, మందులు పొందారు. చిం తపాక, సీతయ్యపేట రెండు గ్రామాల నుండి 107 మంది కంటి వైద్య సేవలు చేయించుకోగా వీరిలో 19 మందికి తీవ్ర దృష్టి లోపం ఉండటంతో కంటి ఆపరేషన్లకు, 52 మందికి కళ్లద్దాలకు ఎంపిక చేశారు. ఉప సర్పంచ్ గద్దె అర్జున, వీఆర్పీ ముసలి నాయుడు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

సచివాలయాలతోనే గ్రామ స్వరాజ్యం



నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు

మాడుగుల రూరల్ : సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి ష్టాత్మకంగా ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయాల ద్వారా గాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యం సాధ్యమవుతుందని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. మండలంలోని సత్యవరం గ్రామంలో రూ. 40 లక్షలతో నూతనంగా నిర్మాణం చేపట్టిన సచివాలయం, రూ. 21.80 లక్షలతో నిర్మాణం చేపట్టిన రైతు భరోసా కేంద్రం, రూ. 42 లక్షలతో 503 గృ హాలకు ఇంటింటి కుళాయిలను లాంఛనంగా ప్రారంభించారు. అలాగే గొల్లపేటకు రూ. 28 లక్షలతో మంచి నీటి పథకం మంజూరు చేశారు. అంతక ముందు అధిక సంఖ్యలో మహిళలు డిప్యూటీ సీఎంను దుశ్శాలువ కప్పి సత్కరించారు.

సంచార పశువైద్య సేవా వాహనం ప్రారంభం

మండలంలో సత్యవరం గ్రామంలో పశువులకు 15 రకాలు జబ్బులు నయం చేయడానికి సంచార పశు వైద్య సేవా వాహనాన్ని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు స్వయంగా వాహనాన్ని నడిపి జెండా ఊపి ప్రారంభించారు. దీంతో పాడి రైతులు జై జగన్, జై బూడి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. టోల్ ఫ్రీ నంబరు 1962కు ఫోన్ చేస్తే వాహనం రోగానికి గురైన పశువుల వద్దకు వస్తుం దన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఇందుకూరి నాగరాజు, ఎంపీపీ వేమవరపు రామధర్మజ, వైస్ ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకట రాజారాం, ఎంపీటీసీ సభ్యుడు తలారి అప్పారావు, సర్పంచ్ జెర్రిపోతుల నాగమణి, ఎం పీడీవో మీనాకుమారి, తహసీల్దార్ పీవీరత్నం తది తరులు పాల్గొన్నారు.

ప్రకృతి సేద్యంపై రైతులకు అవగాహన



జీవామృతం తయారీపై రైతులకు అవగాహన కల్పిస్తున్న ప్రకృతి వ్యవసాయ సిబ్బంది

నర్సీపట్నం: జీవామృతంతో అధిక దిగుబడులు సాధించవచ్చని ప్రకృతి వ్యవసాయ అధికారి వర లక్ష్మి రైతులకు సూచించారు. మండలంలో వేము లపూడి గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించారు. జీవామృతం తయారు చేసే విధానాన్ని రైతులకు వివరించారు. మన పరిసరాల్లో లభించే వనరుల ద్వారా జీవామృతం తయారు చేసు కోవచ్చన్నారు. చీడపీడల నివారణకు ప్రకృతి సేద్యం దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవ సాయ సిబ్బంది నాగేశ్వరరావు, రమ, రామ సత్య, అనురాధ, వరలక్ష్మి పాల్గొన్నారు.

నకిలీ ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు



ఎరువుల దుకాణాలను తనిఖీ చేస్తున్న విజిలెన్స్ అధికారులు

తుమ్మపాల: ఎరువులు, విత్తనాలు, పురుగు మం దులు నకిలీ, అధిక ధరలకు విక్రయించినట్లు ఫిర్యాదులు వస్తే సహించేది లేదని విజిలెన్స్ సీఐలు జి.కోటేశ్వరారవు, ఎస్.లక్ష్మోజీ అన్నారు. పట్టణం లో పలు ఎరువులు, పురుగు మందుల దుకాణాలు, వర్తకుల దుకాణాలను శుక్రవారం తనిఖీ చేశారు. ఎక్కడైనా నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయిస్తు న్నట్లు తెలిస్తే తమకు సమాచారం అందించాల న్నారు. విజిలెన్స్ ఎస్పీ స్వరూపారాణి ఆదేశాల మేరకు రెండు బృందాలుగా తనిఖీలు చేస్తున్నామ న్నారు. మునగపాకలో కూడా పలు ఎరువుల దుకా ణాలను వ్యవసాయ అధికారులతో కలిసి తనిఖీలు చేశామన్నారు.

సమస్యలపై సత్వరం స్పందించాలి



రావికమతం తహసీల్దార్ కార్యాలయంలో మాట్లాడుతున్న జయరాం

రావికమతం: రెవెన్యూ సమస్యల పరిష్కారానికి తహసీల్దార్లు వేగంగా స్పందించాలని నర్సీపట్నం ఆర్డీవో జయరాం అన్నారు. రావికమతం తహసీ ల్దార్ కార్యాలయంలో ఆయన రావికమతం, చీడి కాడ మండలాల తహసీల్దార్లు మహేశ్వరరావు, బీవీ రాణితో సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన రీసర్వేతో పాటు స్పందన ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపాల న్నారు. ఈ కార్యక్రమంలో రావికమతం ఎంపీడీవో వెంకన్నబాబు కూడా ఉన్నారు.

సాంకేతిక లోపాలు సరి చేసి పింఛన్ల అందజేత



కొత్తగా మంజూరైన పింఛన్లు గిరిజనులకు అందజేస్తున్న డిప్యూటీ సీఎం బూడి

దేవరాపల్లి: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అం దాలనే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని రూపొందించారని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. శుక్రవారం తారువ క్యాంప్ కార్యాలయం లో చింతలపూడి పంచాయితీకి చెందిన 10 మం దికి, తామరబ్బ పంచాయితీకి చెందిన ఐదుగురు గిరిజనులకు నూతన పింఛన్లు అందజేశారు. ఇటీ వల చింతలపూడి సచివాలయ పరిధిలో జరిగిన గడప గడపకు మన కార్యక్రమంలో సాంకేతిక కార ణాలతో పింఛన్లు రాని వారికి సాంకేతిక సమస్యలు పరిష్కరించి పింఛన్లు అందజేయాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలో ఈనెల మంజూరైన పింఛన్లను లబ్ధిదారులకు అం దజేశారు. డిప్యూటీ సీఎం చొరవతోనే తమకు పిం ఛన్లు మంజూరయ్యాయని, తమకు అండగా నిలి చిన ఆయనకు జీవితాంతం రుణపడి ఉంటామని లబ్ధిదారులైన గిరిజనులు కృతజ్ఞతలు తెలిపారు. చింతలపూడి, తామరబ్బ సర్పంచ్‌లు దొమ్మంగి బోడెమ్మ, టోకురి రామకృష్ణ, ఎంపీటీసీ బండి గౌరమ్మ, ఉప సర్పంచ్‌లు గలేరి గంగరాజు, గుమ్మడపు మహేష్, వెల్ఫేర్ అసిస్టెంట్ రాజా తది తరులు పాల్గొన్నారు.

ప్రతి ధాన్యపు గింజ కొనుగోలు చేయాలి



అధికారులతో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు

దేవరాపల్లి: రైతు పండించిన ప్రతి ధాన్యపు గింజ కొనుగోలు చేయాలని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు ఆదేశించారు. తారువలోని క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ వ్యవ సాయ అధికారులతో ధాన్యం కొనుగోలుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. నూర్పిడి చేసిన ధాన్యాన్ని జాప్యం చేయకుండా సకాలంలో కొనుగోలు చేయాలని, నిర్లక్ష్యం వహిస్తే సహిం చేది లేదని వ్యవసాయ అధికారులకు సూచిం చారు. డీఎస్‌వో ఎంఈ ప్రసాద్, దేవరాపల్లి, మాడుగుల, చీడికాడ, కె.కోటపాడు వ్యవసాయ అధికారులు వై. కాంతమ్మ, ఎం. వాసుదేవరావు, వి. శ్రీనివాసరావు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అడవిరాజులబాబు పండగ



రాజులబాబును దర్శించుకుంటున్న భక్తులు



ఆలయం వద్ద దర్శనం కోసం బారులు తీరిన భక్తులు



ఊరేగింపులో శక్తి వేషాలు

గొలుగొండ: మండలంలోని ఏఎల్ పురం (కృష్ణదేవి పేట)లో శుక్రవారం అడవిరాజులబాబు పండగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తు లంతా ఉదయమే ఆలయానికి చేరుకుని పూజలు చేసి మొక్కులు తీర్చున్నారు. రాత్రికి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

మాకవరపాలెంలో..

మాకవరపాలెం: అడవి రాజులుబాబు పండగ మం డల కేంద్రంలో వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచే గ్రామంలోని ప్రజలతో పాటు ఇతర ప్రాం తాల నుంచి వచ్చిన వారంతా ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అడవి రాజులబాబు ఉత్సవ విగ్రహాలను డప్పులు, శక్తి వేషాల నడుమ ఆలయం వరకు ఊరేగించారు. అలాగే మండలంలోని రామన్నపాలెం, భీమబోయి నపాలెం తదితర గ్రామాల్లో కూడా అడవిరాజుల బాబు పండగను స్థానికులు ఘనంగా జరుపుకు న్నారు. ఈ పండగల్లో ఆయా గ్రామాల ప్రజాప్రతిని ధులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

రీసర్వేతో భూ సమస్యలు పరిష్కారం



పీకే గూడెం రెవెన్యూ పరిధిలో రీసర్వేకు డ్రోన్ కెమెరాను ఎగురవేస్తున్న నేతలు, అధికారులు

నాతవరం: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన జగనన్న భూ రీసర్వే ద్వారా ఏళ్ల తరబడి వెంటాడే భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం దొరుకుతుం దని తహసీల్దార్ కనకరావు అన్నారు. మండలంలో శుక్రవారం పీకే గూడెం, వల్సంపేట రెవెన్యూ గ్రామాల్లో రీసర్వే చేసేందుకు ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో డ్రోన్ సర్వే చేపట్టారు. అనంతరం భూ రీసర్వే నిబంధనలపై రైతులకు అవగాహన కల్పిం చారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కనకరావు మాట్లాడుతూ మండలంలో మొత్తం 39 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయన్నారు. నర్సీపట్నం రెవెన్యూ డివిజన్‌లో చోల్లంగిపాలెం రెవెన్యూ గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశామన్నారు. రైతులం తా సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ చైన్లు, ఆర్ఐలు మధు, నారా యణరావు, వీఆర్వోలు, సచివాలయ సర్వేయర్లు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం



సమస్యలు తెలుసుకుంటున్న ప్రభుత్వ విప్ ధర్మశ్రీ

రోలుగుంట: తమ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధేల క్ష్యంగా పని చేసి ప్రజల మన్ననలు పొందుతుందని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అన్నారు. బుచ్చింపేట గ్రామంలో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఎస్సీ కాలనీలో గల అంబేడ్కర్ విగ్రహానికి సర్పంచ్ ఉలబాల చంద్ర, ఎంపీటీసీ సత్యవతితో కలిసి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఇంటిం టా తిరిగారు. మేదర మెట్ట వీధిలో స్థానికుల తాగునీటి అవసరం రీత్యా వెంటనే బోర్లు వేసి సమస్య తీర్చాలని ఏఈ వెంకటరాజుకు సూచిం చారు. ఎస్సీ కాలనీలో రామమందిరం ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. స్మశాన వాటికకు స్థలం ఏర్పాటు చేయాలని తహసీల్దార్ వెంకటేశ్వరావుకు సూచిం చారు. చుక్కా వారి వీధిలో ప్రమాదకరంగా ఉన విద్యుత్ స్తంభాన్ని దూరంగా మార్చాలని స్థానికుల అభ్యర్థన మేరకు అధికారులకు సూచించారు. కొప్పుల వెలమ స్టేట్ డైరెక్టర్ టీవీ రమణ, పార్టీ మం డలశాఖ అధ్యక్షుడు మద్దు అప్పలనాయుడు, ఎస్సీ సెల్ అధ్యక్షురాలు లోచలపు సుజాత, సర్పంచ్‌లు రెడ్డి లోవరాజు, రామకృష్ణ, అధికారులు రామచంద్ర నాయుడు, అపరంజని, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

కోడి పందాలాడుతున్న ఐదుగురి అరెస్టు

మాకవరపాలెం: కోడిపందాలాడుతున్న ఐదుగురిని అరెస్టు చేశామని ఎస్ఐ రామకృష్ణారావు తెలిపారు. మండలంలోని రామన్నపాలెం గ్రామ శివారులో అడవిరాజులబాబు పండగ సందర్భంగా కోడిపందాలు నిర్వహిస్తున్నట్లు అందిన సమా చారంతో శుక్రవారం సాయంత్రం దాడి చేశామన్నారు. ఈ దాడిలో ఐదుగురిని పట్టుకుని వారివద్ద నుంచి రూ.1500 నగదు, రెండు కోళ్ల స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ తెలిపారు.

శిథిల భవనం తొలగించాలని ఫిర్యాదు

బుచ్చెయ్యపేట : మండలంలోని రాజాం గ్రామంలో పురాతన కాలం నాటి శిథిల భవ నాన్ని తొలగించాలని గ్రామస్తులు మరిసా రమణ, ఎం. నాయుడు, షేక్ సత్తార్, కంఠంరెడ్డి చిరంజీవి, యన్నెంశెట్టి సత్యారావు, కె. రమణ తది తరులు పంచాయతీ సర్పంచ్ మరిసా నాని, సెక్రటరీ నాగేశ్వరరావుకు ఫిర్యాదు చేశారు.